# హైస్కూల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఎక్కడ?



**మహదేవపూర్, జులై 07, నవభూమి** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మండలంలోని ప్రభుత్వ హైస్కూల్ కు సంబంధించి అందులో చదువుతున్నటువంటి విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. హై స్కూల్లో విద్యార్థులు మొత్తం 200 మంది గర్ల్స్ 100 మంది బాయ్స్ ఉన్నప్పటికీ వారికి కనీసం ఒక్క వాష్ రూమ్ కూడా లేదన్నారు. 200 మంది గర్ల్స్ ఉన్నప్పటికీ వారికి ఒకే వాష్ రూమ్ ఉండడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాల ప్రభావం ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గత కొన్ని సంవత్సరాలుగా వినతి పత్రాలు అదేవిధంగా నిరసన రూపంలో పలుమార్లు తెలియజేసినా సంబంధించిన అధికారులు పట్టించుకోవడం లేదు అన్నారు. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తక్షణమే సమస్యలన్నింటిని దృష్టిలో ఉంచుకొని పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ తరుపున కోరారు. అదేవిధంగా ప్రభుత్వ హైస్కూల్లో ఉన్నటువంటి ఉపాధ్యాయులకు కూడా ఒకే వాష్ రూమ్ ఉండడం వల్ల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే మండలంలోని ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. పరిష్కరించని యెడల హైస్కూల్ విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఎవరైనా డబ్బులు అడిగితే స్థానిక పోలీస్ స్టేషన్ కానీ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలి

**డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో ఎవరైనా డబ్బులు అడిగితే ఫిర్యాదు చేయాలి**

**కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్**




**సిరిసిల్ల జులై 7నవభూమి బ్యూరో** ఇందిరమ్మ ఇళ్ళు డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇప్పిస్తామని ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలి లేదా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయాలనీ సిరిసిల్ల లో పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ అన్నారు. ఇంచార్జ్ లు ప్రత్యేక దృష్టి సారించి ఎవరైనా డబ్బులు అడిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు, పేదలకు ఇన్లు లేక కిరాయి ఇంట్లో ఉంటున్నారని అలాంటి పేద వారి కి ఇందిరమ్మ ఇళ్ళు ఇపిస్తామని డబ్బులు డిమాండ్ జేస్తున్నారని ఇది మా దృష్టి కి వచ్చింది దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా పరిగణలోకి తీసుకోని అలాంటి వారి పట్ల కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి అవకతవకలకు తావు లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వైద్య శివ ప్రసాద్, వెంగలఅశోక్, ఆడెపు చంద్రకళ, కత్తెర దేవదాస్, గొల్లపల్లి పరశురాం, నేరెళ్ళ శ్రీకాంత్, నక్క నరసయ్య, బైరి రమేష్, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ: ఎక్సైజ్ స్టేషన్లో వాహనాల వేలం



**సిరిసిల్ల జులై 7 నవభూమి బ్యూరో** ఆదేశాల మేరకు వేములవాడ ఎక్సైజ్ స్టేషన్లో 8.7.2025 మంగళవారం నాడు వేలంపాట నిర్వహిస్తున్నట్టు సిఐ తెలిపినారు. వివిధ కేసులో పట్టుబడిన 7 ద్విచక్ర వాహనాలను మంగళవారం ఉదయం 11 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ లో వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైస్ సీఐ తెలిపారు. వేలంపాటలో పాల్గొనవలసిన వారు వాహన రుసుముపై 50% కట్టవలెను అని తెలిపారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కేతిరెడ్డి సురేందర్ రెడ్డి**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి** జులై 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కేతిరెడ్డి సురేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆర్కే 7 గని పై కార్మిక సంఘాల జేఏసీ గేట్ మీటింగ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటికరణ చేయద్దని, పనిగంటల పెంపు ను వ్యతిరేకిస్తూ కార్మికులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు పొగాకు రమేష్, తొంగల రమేష్, పిట్ సెక్రెటరీ బానోత్ రాజు నాయక్, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ పాదం శ్రీనివాస్, కోశాధికారి కొవ్వూరి ప్రతాప్, సోషల్ మీడియా ఇంచార్జ్ సప్పరాజు, బిఆర్ఎస్ ఇంచార్జ్ గురుమూర్తి, బిరుదు శ్రీనివాస్, కృష్ణమూర్తి, కొప్పుల రవీందర్, రత్నాకర్ రెడ్డి, టిబిజెకేఎస్ శ్రేణులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి సూర్య నమస్కారాలు

**రామకృష్ణాపూర్-నవభూమి** శారీరక, మానసిక ఆరోగ్యానికి సూర్య నమస్కారాలు ఎంతో మేలు చేస్తాయని పట్టణానికి చెందిన రాష్ట్రపతి అవార్డు గ్రహీత వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మూడు నెలల వ్యవధిలోనే 150 సూర్య నమస్కారాలు సాధన చేసి అదే స్ఫూర్తితో ప్రతిరోజు 108 సూర్య నమస్కారాలు 108 రోజులు లక్ష్యంగా పెట్టుకొని వర్షం అడ్డంకి పడ్డ క్రమం తప్పకుండా ప్రతిరోజు సాధన చేసిన మద్ది శంకర్ వంద రోజులు పూర్తయిన సందర్భంగా సోమవారం వారిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మద్ది శంకర్ మాట్లాడుతూ వెంకటేశ్వర్లు స్ఫూర్తితో 108 రోజులు లక్ష్యం గా పెట్టుకొని సాధన చేయడం జరిగిందని, మనం కూడా వీలైనంత సాధన చేయాలని కోరారు.



## 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను

# విజయవంతం చేయండి



**సిరిసిల్ల జులై 7నవభూమి బ్యూరో** రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 282 ను వెంటనే ఉపసంహరించుకోవాలి సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 282 ని ఉపసంహరించుకోవాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులను హరించే విధంగా , కార్మికులను కట్టు బానిసలు చేసే విధంగా తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలని తదితర డిమాండ్లతో జూలై 9న చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో హాస్పిటల్లో పనిచేస్తున్న శానిటేషన్ , పేషంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 282 ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు జూలై 9వ తేదీన సిరిసిల్ల ఎమ్మార్వో ఆఫీస్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు వేలాది మంది కార్మికులతో ర్యాలీ ప్రదర్శన చేపట్టి అంబేద్కర్ చౌక్ వద్ద మహా ధర్నా చేపట్టడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమంలో హాస్పిటల్లో పనిచేస్తున్న శానిటేషన్ , పేషెంట్ కేర్ , కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సుజాత , బాలమణి, నాగమణి , పద్మ , రజిత , దేవలక్ష్మి , రాజవ్వ , లక్ష్మి , శ్రీను , తిరుపతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్

# తక్షణమే విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా
- ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ
- విద్యాశాఖ మంత్రిని నియమించాలి



**సిరిసిల్ల జులై 7 నవభూమి బ్యూరో** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ అలాగే బెస్ట్ అవైలబుల్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఏవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్, మల్లారపు ప్రశాంత్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాల నుండి 8,158 కోట్ల రూపాయల పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్స్ విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల దగ్గర నుండి కాలేజ్ యాజమాన్యాలు బలవంతంగా ఫీజులు కట్టాలని విద్యార్థులను వారి తల్లిదండ్రులను వేధిస్తూ పెండింగ్ ఫీజులను బలవంతపు వసూలు చేస్తున్నారని అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసిందని రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగం మీద ఏమాత్రం ప్రేమ లేదని వారు అన్నారు. రాష్ట్రంలో 13 లక్షల మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్లాలంటే సర్టిఫికెట్ల కోసం కాలేజ్ చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని కొన్ని కళాశాలలో ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రినీ నియమించటకపోవడం సిగ్గుచేటని అలాగే విద్యారంగంలో అనేక సమస్యలతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విద్యారంగా సమస్యలు పరిష్కారం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాల పెల్లి మనోజ్ కుమార్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ సంజన జిల్లా కమిటీ సభ్యులు శివ, రాకేష్ నాయకులు దినేష్, జశ్వంత్, వినయ్, అరుణ్, శివ సాయి, మధు, అక్షయ, మనీషా, రుచిత ,స్వప్న, పాల్గొన్నారు.

## కరుణించిన వరుణుడు -

# వ్యవసాయ పనుల్లో రైతన్న బిజీ

- వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన అన్నదాతలు
- ఆలస్యంగా ప్రారంభమైన ఖరీఫ్ సీజన్ వరి పంట సాగు

**కాటారం,జూలై 7 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా వారం రోజులుగా కురుస్తున్న అడపా దడపా వర్షాలతో రైతులు ఖరీఫ్ పంట సాగు కొరకు సిద్ధమౌతున్నారు. ఎట్టకేలకు వరుణుడు కరుణించడంతో దుక్కులు దున్ని నారు మడులను సిద్ధం చేస్తున్నారు. అయితే ఈ ఏడాది ఖరీఫ్ పనులు ఆలస్యంగా మొదలయ్యాయనే చెప్పాలి. ఎండలు మండి పోవడం, సకాలంలో వర్షాలు కురవక పోవడంతో ఈ ఏడాది జాప్యం జరిగిందనే చెప్పచ్చు. గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా అడపా దడపా వర్షాలు కురుస్తున్నాయి. పలు మండలాల్లో ఒక మోస్తరుగా, కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అన్నదాతలు ఉత్సాహంగా సాగుకు ఉపక్రమిస్తున్నారు. జిల్లాలో వరి సాగు చేపట్టే రైతుల పరిస్థితి ఇటీవల అగమ్య గోచరంగా మారింది. నైరుతి రుతుపవనాలు ప్రవేశించినా జిల్లాలో వర్షాలు లేకపోగా ఎండలు దంచి కొట్టాయి. కీలక మైన సమయంలో వర్షాలు పడక పోవడంతో నీటి తడులు లేక రైతులు వర్షాలు ఎప్పుడు పడతాయా ? అని ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గత ఏడాది జూన్ నెలలో తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొన్న రైతులు వ్యవసాయ పనులను ఆలస్యంగా మొదలు పెట్టారు. వరి నారు మడుల తయారీ,ఊడ్పుల పనుల వరకు ఆలస్యంగా వేసుకొని నష్టపోవాల్సి వచ్చింది. ఈ ఏడాది మే నెలాఖరులో ఒకటి రెండు రోజులు జిల్లాలో ఒక మోస్తరు వర్షాలు కురిసినా తరువాత వేసవిని మించి ఎండలు మండి పోయాయి. గత వారం రోజులుగా మేఘాలు దోబూచులాడుతున్నాయి. ఖరీఫ్ సీజన్ ఆరంభ మైనా జిల్లాలో ఎక్కడా కనీసం దుక్కి పనులు కూడా పూర్తి కాలేదు. వర్షాల జాడ లేక వరి నారుమడుల తయారీ పనులు ముందుకు సాగలేదు. వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం అధిక మొత్తంలో వరి పంట సాగు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. కానీ వర్షాలు పడకపోవడం, మండుతున్న ఎండల కారణంగా జిల్లాలో కేవలం నీటి తడులు,పంట కాలువలు ఉన్న ప్రాంతాల్లో మాత్రమే వరి నారు మడులు తయారు చేసుకున్నారు. మిగిలిన రైతులు వర్షాల కోసం ఎదురు చూసారు. ఇటీవల వరకు తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న అన్నదాతలు ఈ ఏడాది కూడా ఖరీఫ్ సాగు కష్టమేనని ఆందోళన చెందారు. కాని వాతావరణ ప్రతికూల పరిస్థితుల్లో గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా అడపా దడపా కురుస్తున్న వర్షాలు అన్నదాతలకు ఊరట నిచ్చాయి. మరికొద్ది రోజుల పాటు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. వరుణుడు కరుణించడంతో జిల్లాలో ఇప్పుడిప్పుడే రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతున్నారు. భూములు వర్షపు నీటితో తడవడం తో పల్లపు ప్రాంత పొలాల్లో వరి నారు మడుల తయారీ పనుల్లో అన్నదాతలు నిమగ్నమయ్యారు. మెట్ట భూము ల్లోనూ రైతులు దుక్కి పనులు చేపడుతున్నారు. బోర్లు,సాగునీటి పంట కాలువలున్న రైతులు ఇప్పటికే నారు మడులు తయారు చేసుకోగా, గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో అన్ని ప్రాంతాల్లో రైతులు వ్యవసాయ పనులు చేపట్టేందుకు సన్నిద్ధమౌతున్నారు. ఈ వర్షాలు పంటల సాగుకు అనుకూలమని, ముఖ్యంగా ఖరీఫ్ వరి సాగు చేసే రైతులకు ఎంతో ఉపయోగపడతాయని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు.







# వర్షాలకే కాదు, అధికారుల నిర్లక్ష్యానికీ చిత్తడి అవుతున్న కురవి బస్‌స్టాండ్



**మహబూబాబాద్ టౌన్ జూలై 7, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ప్రస్తుతం చిత్తడిగా, దురవస్థగా మారింది. ఇటీవల కురిసిన వర్షాల ప్రభావంతో బస్ స్టాండ్ ప్రాంగణం పూర్తిగా మట్టి, బురదతో నిండిపోయింది. పలు చోట్ల నీటి గుంటలు ఏర్పడి, ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. బస్ రాక కోసం వేచి చూస్తున్న ప్రజలు మట్టిపైనే నిలవాల్సిన పరిస్థితి నెలకొంది. మట్టిలో బస్సుల చక్రాల ముద్రలు, నీటి నిల్వలు కలగలిపి ప్రయాణికులకు జారిపడే ప్రమాదాన్ని పెంచుతున్నాయి. పాదచారులకు నడవడానికి స్థిరమైన మార్గం లేకపోవడం వల్ల మట్టిలో మునిగి ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ స్థితిలో మౌలిక సదుపాయాలు లేకుండా ప్రజలకు సురక్షిత ప్రయాణ వాతావరణం కల్పించలేని స్థాయికి బస్ స్టాండ్ దిగజారిపోయిందని విమర్శలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా, బస్టాండ్‌కు అతి సమీపంలో ఉన్న కొరివి వీరభద్ర స్వామి ఆలయం ప్రాంతీయ ఆధ్యాత్మిక కేంద్రమైనప్పటికీ, అక్కడికి వచ్చే భక్తులకు ఈ పరిస్థితులు అసౌకర్యం కలిగిస్తున్నాయి. దేవాలయానికి దేశం నలుమూలల నుండి భక్తులు రాగా, బస్ స్టాండ్ పరిస్థితి దారుణంగా ఉండటం వల్ల ప్రాంత అభివృద్ధికి ఇది అడ్డుగానే మారుతోంది. కేవలం తాత్కాలిక మరమ్మతులు కాకుండా శాశ్వత పరిష్కారమే ఈ ప్రాంతానికి అవసరమని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు. బస్ స్టాండ్‌ను కాంక్రీట్ రోడ్లతో మోడర్న్ బస్ బేలా అభివృద్ధి చేయాలని, నడక మార్గాలు, తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇప్పుడు అయినా అధికార యంత్రాంగం తక్షణమే మేల్కొని, కురవి బస్ స్టాండ్‌కు శాశ్వత పరిష్కారం తీసుకురావాలని, మరో వర్షాకాలం వస్తే ప్రజల బాధలు రెట్టింపు కావొచ్చని స్థానికులు ఆందోళన వ్యక్త పరుస్తున్నారు. పర్యాటక ప్రాంతానికి దగ్గరగా ఉన్న ఈ బస్ స్టాండ్ అభివృద్ధిపై అధికారుల చర్యలే పరీక్షకి నిలవబోతున్నాయి. బస్టాండ్ బాగుపడుతుందేమోనని ఆశపడితే… ముందుగా వాన ఆగాలి, తర్వాత అధికారులు మేలుకోవాలి – రెండింటికీ ఖచ్చితమైన తేదీ లేదు!

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు వేడుకలు

**ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు ఉద్దాల జైపాల్**





**మోమిన్ పేట్. (నవభూమిప్రతినిధి)** మోమిన్ పెట్ మండలంలో ఆధ్వర్యంలో మహాజననేత, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు, 31వ ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని దండోరా జెండా పండుగను ఘనంగా నిర్వహించారు .. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 31 సంవత్సరాల పోరాట ఘట్టాలను, మన జాతి సాధించిన తొమ్మిది శాతం వాటా రిజర్వేషన్స్ గురించి వివరించడం జరిగింది. మందకృష్ణ మాదిగ అనగారిన వర్గాల ప్రజల కొరకు అనేక సామాజిక ఉద్యమాలను నడిపి ప్రభుత్వాలను ఒప్పించి మెప్పించి అనేక సంక్షేమ పథకాలు ఆజ్యం పోయడం జరిగింది...ఇలాంటి పోరాట ఘట్టాలను మన ప్రజలకు వివరిస్తూ అనేకమందిని ఏకం చేస్తూ మరో పోరాటానికి సిద్ధమవుదామని తెలియజేస్తూ నా మన్నారు.. చిన్నపిల్లలకు గుండెపోటు వచ్చినప్పుడు తల్లిదండ్రులకు డబ్బులు లేక ఆర్థిక స్థోమత లేకపోయినప్పటికిని మందకృష్ణ మాదిగ ఎంతో మంది పిల్లలకు సహాయంచేశారు. ఆరోగ్యశ్రీ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య శ్రీ కార్డు కొరకు కొట్లాడినా గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగ అని అన్నారు. కార్యక్రమంలో సుభాష్ భీమయ్య సందీప్ సురేష్ మహేందర్ లక్ష్మణ్ రాజు నర్సింలు మోహన్ చంటి శోభన్ తదితరులు పాల్గొన్నారు

# విగ్రహాలపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి:మొరంగపల్లి క్రిష్ణ



**మోమిన్ పేట్ (నవభూమి ప్రతినిధి)** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహనీయుల విగ్రహాలకు రక్షణ లేకుండా పోతుందని వెంటనే గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని మొరంగపల్లి కృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారంలో వికారాబాద్ పట్టణంలో సుభాష్ నగర్ ఐటిఐ శిక్షణా కేంద్రంలో గల హనుమాన్ ఆలయంలోని హనుమాన్ విగ్రహాన్ని మరియు వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం అదేవిధంగా ఆదివారం నాడు రాత్రి వికారాబాద్ పట్టణంలో గల రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం పిరికిపంద చర్యగా భావిస్తూ చాలా తీవ్రంగా ఖండిస్తున్నాని నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించి మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# నవోదయ విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**కాటారం,జూలై 7 నవభూమి ప్రతినిధి:** జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అడ్మిషన్ల కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు.చివరి తేది జూలై 29,2025 వరకు ఉన్నట్లు పేర్కొన్నారు. జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6 వ తరగతి లో ప్రవేశం కోసం 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారని,ఈ నోటిఫికేషన్‌ను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేయు విద్యార్థులు %ట్టజాం://ఋజశీఋఋ.ష్రశీఙ.అఅ% వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన సూచించారు.విద్యార్థులు జిల్లా స్థానిక నివాసితులై ఉండాలని,2025-26 విద్యా సంవత్సరంలో 5 వ తరగతి చదువుతూ ఉండాలని,2014 మే 1 నుండి 2016 జూలై 31 మధ్య జన్మించినవారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు.ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3 వ మరియు 4 వ తరగతులు పూర్తిచేసి ఉండాలన్నారు.అన్ని పాఠశాలలకు సమాచారం అందించి విద్యార్థులు దరఖాస్తు చేయు విధముగా అవగాహన కల్పించాలని డీఈఓ కు సూచించారు.పరీక్షా నిర్వహణ తేదీ:డిసెంబర్ 13,2025 ఉంటుందని సూచించారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని,ఉత్తమ విద్యా బోధన కలిగిన నవోదయ విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.సమాచారం కొరకు 9110782213,7993263431 హెల్ప్ లైన్ నంబర్లకు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జవహర్ నవోదయ కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణిమ,డీఈఓ రాజేందర్,నవోదయ కళాశాల మ్యాథ్స్ ఉపాధ్యాయులు సురేశ్,లిబ్రేరియన్ లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థికసాయం



**రామకృష్ణాపూర్-నవభూమి:** పట్టణంలోని స్థానిక తిలక్ నగర్ కు చెందిన కొండ్రు రవి లివర్ సమస్య తో బాధపడున్నారు.వీరిది చాలా పేద కుటుంబం.వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సహాయం కోసం ఆత్మీయ చారిటబుల్ ట్రస్టును సంప్రదించగా సోమవారం కుటుంబాన్ని పరామర్శించి వైద్య ఖర్చుల కోసం 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చెక్ రూపంలో అందజేశారు.ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ఆ కుటుంబానికి పెద్ద మనసుతో సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు ఎస్ మహేందర్, అధ్యక్షుడు కె తిరుపతి , కోశాధికారి టి సురేష్ , సభ్యులు జె సత్తీష్ ,శరత్ బాబు,వెంకటేష్,కె అశోక్,బి తిరుపతి,కె సంపత్,బి లక్ష్మణ్,జె శ్రీనివాస్ ,బి భూమేష్ పాల్గొన్నారు.

## నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం

### మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరు కావాలి

### కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు



**కాటారం,జూలై 7 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజున (నేటి రోజు) ఉదయం 11.30 గంటలకు మండలం లోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు ఒక ప్రకటనలో తెలియ జేసారు.మండల స్థాయి అధికారులు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన సమీక్షా సమావేశం కొనసాగుతుందని పేర్కొన్నాడు.కావున అందరూ అధికారులు సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ..రాబోవు వర్షాకాల వరదల నివారణ చర్యలు,సీజనల్ వ్యాధులపై అవగాహన, మంచినీటి వనరుల క్లోరినేషన్,పైపులైను మరమ్మతులు,స్వచ్ఛ ధనం - పచ్చ ధనం కార్యక్రమం నిర్వహణ పై సమీక్ష సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపాడు.రెవిన్యూ, పంచాయితీ విభాగం,నీటి పారుదల,మెడికల్, ఐసీడీఎస్,విద్యాశాఖ,హాస్టల్ వెల్ఫేర్,మిషన్ భగీరథ,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్,రోడ్లు భవనాలు,పోలీస్ శాఖ,మత్స్య శాఖ అటవీ శాఖ అధికారులు అందరూ శాఖా పరమైన నివేదికలతో హాజరు కావాలని కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు తెలియజేసారు.

## ప్రజావాణిలో 14 దరఖాస్తుల స్వీకరణ



**కాటారం,జూలై 7 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని మండల రెవిన్యూ కార్యాలయంలో సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో మొత్తం 14 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు.14 దరఖాస్తు లలో అన్ని దరఖాస్తులు రెవిన్యూ డిపార్ట్మెంట్ కు సంబంధించినవే వచ్చినట్లు అధికారులు తెలిపారు.దరఖాస్తులు స్వీకరించిన అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని బాధితులకు తెలియజేసారు.కాటారం తహసీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ అడ్డూరి బాబు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి,మండల వ్యవసాయ శాఖ అధికారి పూర్ణిమ,ఇంకా పలు శాఖల అధికారులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసిన దారమోని గణేష్

**కల్వకుర్తి,జులై 7,నవభూమిన్యూస్:**-జులై 17 రైల్ రోకో కు నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి, అచ్చంపేట ,నాగర్ కర్నూల్, కొల్లాపూర్ నియోజక వర్గాల నుండి తెలంగాణ జాగృతి పూర్తిస్థాయిలో మద్దతును తెలియజేస్తూహైదరాబాదులోని నందిని నగర్ తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలుకల్వకుంట్ల కవిత గారిని కలిసి జూలై 17న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకై రైలు రోకో పిలుపునిచ్చిన తెలంగాణ జాగృతికి మద్దతుగా నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా మద్దతుగా రావాలని 42 శాతం విద్యలో,ఉపాధిలో, రాజకీయాల్లో అమలు పరచాలని దీనికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం పైన వత్తిడిని పెంచే విదంగా రైలు రోకో చేపట్టి విజయవంతం చేసేందుకు కవితకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా ఉపాధ్యక్షుడు ఆరీఫ్, మాడుగుల వంశీ, శిరీష, శశికుమార్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### పేదల కళ్ళలో వెలుగులు అందించడమే

# ఐక్యత ఫౌండేషన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

- 550 పైగా కంటి పరీక్షల నిర్వహణ
- 350 పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ
- 30 మంది పేషెంట్లు కంటి శుక్లాల సర్జరీలకి ఎంపిక










**కల్వకుర్తి,జులై 7,నవభూమిన్యూస్:**- మూడవ రోజు కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సికేఆర్ ఫంక్షన్ హాల్ ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినకంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్- సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.అనంతరం సుంకిరెడ్డి మాట్లాడుతూ.. పేదల కళ్ళల్లో వెలుగులు నింపడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు.కల్వకుర్తి మరియు పరిసర ప్రాంత ప్రజలందరు కల్వకుర్తి పట్టణ కేంద్రంలో అందరికి అందుబాటులో,అనుగుణంగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరం సేవలను సద్వినియోగం చేసుకోవాలని,కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన వాళ్ళందరికి కూడ కంటి శస్త్ర చికిత్స గురించి అవగాహన కల్పిస్తు,కంటి వైద్య శిభిరం అవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేల ప్రయత్నం చేస్తున్నామని తెలియజేస్తూ, సోమవారం రోజు సుమారుగా 700మందికి పైగా ఉచిత కంటి వైద్య శిభిరాన్ని సందర్శించగా,550 కి పైగా కంటి పరీక్షలు నిర్వహించామని,వారిలో 350 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణి చేశామని,కంటి శుక్లాల సర్జరీకి 30 మందికి పైగా పేషెంట్లు ఎంపికయ్యారని,కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక వారికి రేపటి నుండి సర్జరీల ప్రక్రియ ప్రారంభిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారుఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,యూసఫ్ బాబా,మల్లయ్య,గణేష్,శ్రీపతి,శేఖర్,రవి,యాదయ్య,శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.


## నేరం చేస్తే శిక్ష తప్పదు: జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**సిరిసిల్ల జులై 7 నవభూమి బ్యూరో** గడిచిన ఆరు నెలల్లో 48 కేసుల్లో నిందితులుగా ఉన్న వారికి జైలు శిక్షలు నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పిపి లను,కోర్టు కానిస్టేబుళ్లను అభినందించి ప్రశంసా పత్రాలు,ప్రోత్సాహకాలు కోర్టు కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా చేయడం,శిక్షల శాతాన్ని పెంచడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని జిల్లా ఎస్పీ సూచించారు. ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో కోర్టు కేసులకు సంబంధించిన కేసుల్లో నిందితులకు శిక్షల పడేలా కృషి చేసిన పీపీలను,కోర్టు కానిస్టేబుళ్లను అభినదించి ప్రశంస పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....నిందితులకు శిక్షపడుటలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్లది కీలకపాత్రని,పోలీసు అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సమన్వయ%శీ%తో నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా కృషి చేయాలని సూచించారు.ప్రధాన కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా కృషి చేసి శిక్షల శాతం పెరిగేలా పని చేయటం అభినదనియని అన్నారు.పోలీస్ ఆదికారులు న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. పోక్సో,హత్య కేసులను ప్రధానమైనవిగా భావించి ముందుకు సాగాలని సూచించారు.ప్రస్తుత రోజుల్లో సాంకేతికత కీలకంగా మారిందని అన్ని కేసుల్లో సైంటిఫిక్ ఆధారాలు కచ్చితంగా జమ చేయాలన్నారు. గడిచిన ఆరు నెలల కాలంలో 48 కేసుల్లో నిదితులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన పీపీలు వేముల లక్ష్మీ ప్రసాద్ , శ్రీనివాస్,లక్ష్మణ్,సందీప్, సతీష్,విక్రాంత్,సి.ఐ లు,ఎస్.ఐ లు,%జమీా% ఎస్.ఐలు శ్రవణ్ యాదవ్, రవీంద్రనాయుడు, పోలీస్ స్టేషన్ల కోర్టు కానిస్టేబుళ్లను అభినందించి ప్రసంశ పత్రాలు అందించారు.ముస్తాబద్ పోలీస్ స్టేషన్ కి సంబంధించిన హత్య కేసులో ముగ్గురు నిందుతులకు జీవిత ఖైదు పడటంతో కృషి చేసిన కోర్ట్ కానిస్టేబుల్ దేవేందర్ , రాజేందర్, కానిస్టేబుల్ నవీన్ లను ప్రత్యేకంగా అభినందించారు.

### బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

# గ్రీవెన్స్ డే కార్యక్రమం




**సిరిసిల్ల జులై 7 నవభూమి బ్యూరో** గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్.,ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్.,తెలిపారు.నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# మోసపోతే గోస పడతాం

- ఐక్యమత్యంతో సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
- జేఏసీ కన్వీనర్ కోట రవీందర్ రెడ్డి

**రామగిరి జులై 07 నవభూమి న్యూస్:** అర్జీ త్రి ఏరియాలోని ఎఎల్పీ, ఓసిపి వన్, టూ లలో సింగరేణి కార్మిక యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జులై 9 వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయుటలో భాగంగా సోమవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా ఎఎల్పీ లో జరిగిన గేట్ మీటింగ్ లో జేఏసీ కన్వీనర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి సమ్మె విషయంలో మోసం పోతే గోస పడతామని, దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల కార్మికులు చేస్తున్న సమ్మె అని గుర్తుచేసుకోవాలని తెలిపారు. సమ్మె విచ్చిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్న వారు భవిష్యత్తులో జరిగే విధ్వంసానికి కారణం అవుతారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు మరియు నాలుగు లేబర్ కోడ్ ల రద్దు చేయాడమే ప్రధాన డిమాండ్ అని తెలిపారు. లేబర్ కోడ్స్ వల్ల కార్మికుని వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం,పని పరిస్థితులు కోసం పని చేసే పలు కార్మిక చట్టాలు రద్దు అవుతున్నాయి, కార్మికుడు కోసం పనిచేసే దాదాపు 44 చట్టాలను ఏకపక్షంగా రద్దుచేసి లేబర్ కోర్టులను రూపొందించింది. ఇట్టి నిర్ణయం వల్ల కార్మికుల తమ ప్రాథమిక హక్కులు కోల్పోవడం జరుగుతుంది. కాంట్రాక్ట్ కార్మికుల జీతం పెంపు మరియు పర్మినెంట్ చేయాలని కోరడం జరుగుతుంది.సింగరేణి కార్మిక యూనియన్ లేబర్ కోడ్స్ లను వెంటనే రద్దు చేయాలని జేఏసీ తరుపున కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఇలా మరెన్నో కార్మికుల హక్కులు కాల రాస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జులై 9 వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జేఏసీ యూనియన్ నాయకులు మరియు కార్మికులు పాల్గొన్నారు.



## కంబాలపల్లిలో పదవ తరగతి ప్రతిభావంతులకు నగదు బహుమతులు



**మహబూబాబాద్ టౌన్ జూలై 7, నవభూమి ప్రతినిధి:** మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం రోజున పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు పంపిణీ చేశారు. ఈ బహుమతులను స్వర్గీయ సోమ బీరయ్య, రామక్కల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు సోమ విష్ణువర్ధన్ తన ఖర్చుతో అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థి విఘ్నేశ్‌కు రూ.3,000, ధనుంజయ్‌కు రూ.2,000, శివకుమార్‌కు రూ.1,000 నగదు బహుమతులు ప్రధానం చేశారు. అలాగే బాసర ఐఐటీ సీటు పొందిన ధనుంజయ్, విఘ్నేశ్‌లను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. ఉప్పలయ్య మాట్లాడుతూ, ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దాత సోమ విష్ణువర్ధన్ మాట్లాడుతూ, తన తల్లి తండ్రుల జ్ఞాపకార్థంగా ఈ బహుమతులు ఇవ్వడం జరిగింది అని, విద్యార్థుల్లో పోటీ భావన పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ చర్య తీసుకున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు, తిరుపతి, సతీష్ కుమార్, సోమేశ్వర్, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరభద్రం, యుంగేందర్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



**కల్వకుర్తి,తలకొండపల్లి,జూలై 7,నవభూమిన్యూస్:**-రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట్ గ్రామానికి చెందిన కల్వకోలు చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.గ్రామ మాజీ సర్పంచ్ కించ హైమావతి రమేష్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి శ్రీ ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000(మూడువేల రూపాయలు) మరియు మాజీ సర్పంచ్ లి2000(మొత్తం ఐదు వేల రూపాయలుఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ హైమావతి రమేష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజు, పాండురంగయ్య, తోట శ్రీనివాస్, ఎండి జాంగిర్, పిప్పళ్ళ శ్రీశైలం, కానుగుల సత్యనారాయణ, జంగయ్య, ఎల్లయ్య, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..!!

## నేడు రేగులగూడెం రైతు వేదికలో రైతు నేస్తం

### కాటారం వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ

**కాటారం,జూలై 7 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం లోని రేగులగూడెం రైతు వేదిక వద్ద మంగళవారం రోజున ఉదయం 10 గంటల నుండి రైతు నేస్తం లో బాగంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ ఒక ప్రకటన లో తెలియజేసారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అధిక సాంద్రత ప్రత్తి సాగులో మెలుకువల గురించి రైతులకు అవగాహన కల్పిస్తూ,పలు అంశాలపై సూచనలు ఇస్తారని,కాబట్టి రైతులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్తి పంటలో అధిక సాంద్రత సాగు విషయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలుపే మెలుకువలు తెలుసుకుని పాటించాలని సూచించారు.

## గాంధారి మైసమ్మ జాతర ఏర్పాట్ల పరిశీలన

**రామకృష్ణాపూర్-నవభూమి** పట్టణ పరిధిలోని బొక్కలగుట్టలో ఈ నెల 20న జరిగే గాంధారి మైసమ్మ జాతరకు శాంతి భద్రతలపై దేవాలయ కమిటీతో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి సమావేశం నిర్వహించారు.ఆలయ ప్రాంగణం పరిశీలించారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతరను ఏర్పాటు చేస్తామని తెలిపారు.సిఐతో పాటు పట్టణ ఎస్ఐ రాజశేఖర్ ఉన్నారు.



# అర్హులైన ప్రతి లబ్ధిదారుడు కొత్త రేషన్ కార్డు కొరకుదరఖాస్తు చేసుకోవాలి



**పాలకుర్తి నవభూమి జూలై 07** పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశానుసారం..జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్,పట్టణా కాంగ్రేస్ అధ్యక్షులు మసురం రవీందర్ అధ్యక్షతన పాల్గొని,ప్రతి అర్హులైన వ్యక్తి రేషన్ కార్డు, ఎన్ఎఫ్బీఎస్ నేషనల్ ఫ్యామిలీ బెన్ఫిట్ స్కీం కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్ కోరారు.ఈసందర్భంగా కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ...ఎన్ఎఫ్బీఎస్ పథకం కుటుంబ యజమాని అకస్మాత్తుగా మృతిచెందినప్పుడు, మృతుని భార్యకు 20,000 ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు.మీసేవ ద్వారా మరణించిన యజమాని,మరణ ధ్రువపత్రం కుటుంబసభ్యుల ధ్రువీకరణ పత్రంతో మీసేవలో దరఖాస్తు చేయాలన్నారు.అధికారుల విచారణ తర్వాత కుటుంబ సభ్యుల ఖాత లో ఇరవై వేయిల రూపాయలు నమోదు అయితాయి అన్నారు.రేషన్ కార్డు లేనివారు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులతో మీ సేవలో దరఖాస్తు చేసుకుంటే త్వరితగతిన కార్డు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు.రేషన్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తికి 6 కిలోల బియ్యం ఉచితంగా అందజేయబడుతుందని,వివాహం అయిన యువతులు తమ తల్లిదండ్రుల రేషన్ కార్డు నుంచి ముందుగా పేరు తొలగించుకొని,తర్వాత అత్తగారింటి వద్ద కొత్త రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని సురేష్ నాయక్ సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు పసునూరి మధుసూదన్,డాక్టర్ ఐతరాజు,సోమశేఖర్, నాగరాజు,బత్తుల వెంకన్న, సిద్దు, నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పని గంటల పెంపు జీవో 282ను రద్దు చేయాలి

### దేశవ్యాప్త సమ్మెకు సిపిఎం మద్దతు



**పాలకవీడు, జూలై 7ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం వడ్డే సైదా అధ్యక్షతన జరిగినది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ కార్మిక సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 9న జరుగు దేశవ్యాప్త సమ్మె సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు కోడ్ లుగా చట్టం చేసిందని ఈ చర్య కార్మిక హక్కులను కాలు రాసే విధంగా ఉందని వెంటనే చట్టాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు ఈ చట్టం వల్ల కార్మికుల సంఘం పెట్టుకునే హక్కును కోల్పోతున్నారని వెంటనే రద్దు చేయాలన్నారు కార్మికుల కనీస వేతన చట్టం అమలు చేయాలని ఆశ వర్కర్లు అంగన్వాడీ వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు గ్రామపంచాయతీ వర్కర్లు సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం పని గంటల పెంపు జీవో 242 తీసుకువచ్చిందని దీని ద్వారా కార్మికులపై పని భారం పెరుగుతుందని ఎన్నో త్యాగాలతో ఎనిమిది గంటలు పని విధానం కార్మికులు నేడు పని ప్రారంభించే విధంగా పని గంటలు పెంచడం హేయమైన చర్య అని ఆయన అన్నారు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు సమస్యలను పరిష్కరించటం కోసం 9న దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు గ్రామపంచాయతీ వర్కులు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మటేష్ మాజీ ఎంపీటీసీ దొంగల వెంకటయ్య మాజీ సర్పంచ్ గుర్రం ధన మూర్తి మండల నాయకులు వడ్డే సైదయ్య దొరికొండ వెంకటేశ్వర్లు నన్నే పొంగ రమేష్ మాతంగి ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు

# ఆషాఢ మాసం సందర్భంగా కాటారంలో మహిళల గోరింటాకు సంబరాలు

**కాటారం,జూలై 7 నవభూమి ప్రతినిది:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారెపల్లిలో ఆశాడ మాసాన్ని పురస్కరించుకొని మహిళలు గోరంట చెట్టుకు పూజలు నిర్వహించి,ఆకులను దంచి మెహందీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గోరంట పూసింది కొమ్మా లేకుండా - మురిపాల అరిచేత మొగ్గా తొడిగింది.. అన్నాడో సినీ కవి.ఆషాఢం వచ్చిందంటే చాలు గోరంటాకు గుర్తుకొస్తుంది.ఆషాఢమాసం గడిచే లోపు ఒక్క రోజైనా గోరంటాకు పెట్టుకోవాలని పెద్దలు చెబుతూ ఉంటారు.అతివలు అరచేతికి పెట్టుకుని మురిసి పోతుంటారు.శుభకార్యాలు,పండుగలు,ఆశాడ మాసంలో మైధాక్కు పెట్టిందే పెరుగా చెప్పు కోవచ్చు.అంతేకాదు ఔషధ గుణాలు గోరంటాకులో మెండుగా ఉంటాయి.ప్రతీ సంవత్సరం ఆశాడ మాసంలో గారెపల్లిలో బట్టర్ ఫ్లై కిట్టీ పార్టీ సభ్యులందరూ సంబరాలు చేసుకుంటారు. ఇటీవలి కాలంలో మహిళలు అందరూ ఒకచోట చేరి మెహందీ పండుగను చేసుకోవడం,కిట్టీ పార్టీ లో కూడా మెహందీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.కాటారం లోని బట్టర్ ఫ్లై కిట్టీ పార్టీ ఆద్వర్యంలో గోరంటాకు వేడుకలను గారెపల్లి అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు.బట్టర్ ఫ్లై కిట్టీ పార్టీ సభ్యులందరూ ఒకచోట చేరి గోరింటాకును తయారు చేసి చేతులకు పెట్టుకుంటూ పట్టణంలో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీలత రెడ్డి, గంగిరెడ్డి సుజాత,బండం రమ,బొమ్మ విజయ, బొమ్మ నిర్మల,అయిత సౌజన్య,రత్న శ్రీలత,రత్న సౌజన్య,చినాల పుప్పలత,గద్దె భాగ్య,స్వప్న, బండం సుమలత తదితరులు పాల్గొన్నారు.ఆషాఢమాసం ప్రత్యేకత ఆషాఢ మాసంలో ఏదో ఒకరోజు గోరింటాకును పెట్టు కోవాలన్నారు మన పూర్వీకులు.ఆనాటి సాంప్రదాయాలు నేటికీ కూడా అలాగే కొనసాగు తున్నాయి.గోర్లకు రంగునిచ్చే గోరింటాకును సఖరంజని అని కూడా పిలుస్తారు.నేటి ఆధునిక కాలంలో గోరింటాకు పేరుతో కోన్లు,పేస్టులు కూడా వస్తున్నాయి.వాటిలో రంగును,అందాన్ని ఇస్తాయి తప్ప ఔషధ గుణాలు ఏమి ఉండవు.గంగిరెడ్డి సుజాత గోరంటాకుతో ప్రయోజనాలు మైదాకు వెళ్ళకు పెట్టుకోవడం వల్ల గోళ్ళు పెలుసు బారి పోకుండా కాపాడుతాయి.వీటి ఆకులే కాకుండా పూలు,వేర్లు,బెరడు,విత్తనాలు కూడా ఔషధ గుణాలు కలిగివుంటాయి.వీటితో శరీరంలో ఏర్పడే అలర్జీలు ను దూరం చేసుకోవచ్చు.ఎన్నో రకాల వ్యాధులను నయం చేసే శక్తి సామర్థ్యాలను గొరంట చెట్టు కల్గివుంది.ఆటలమ్మ మచ్చలు నివారణకు గోరింటాకును బాగా నూరి పూస్తే మంచి ఫలితం ఉంటుంది.నెలకోసారి గోరంటాకు ముద్దను తలకు ప్యాక్ చేసుకుంటే జుట్టు బల పడుతుంది.గోరింటాకు ఒంట్లో వేడిని కూడా తగ్గిస్తుంది.ఇది శరీరాన్ని తాకడం వల్ల అందులోని లాసోన్ అనే సహజమైన రసాయనం తో ఎరుపు రంగు ఏర్పడుతుంది.కోన్లలో కృత్రిమంగా ఎరుపు రంగు కలిగించే రసాయనాలు కలపడం వల్ల శరీరంపై కొన్ని అలర్జీలు ఏర్పడే ప్రమాదం లేకపోలేదు:శ్రీలత రెడ్డి .ఆషాఢ మాసంలో ఊహ తెలిసిన నుండి ప్రతీ ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకుంటాన్నా.ఆషాడం వచ్చిందంటే మా ఇంట్లో మైదాకు పండుగ వాతావరణం నెలకొంటుంది.అశాడ మాసంలో మా చేతులన్ని మెహందీల మయమవుతాయి.అషాడ మాసమంతా పెట్టుకుంటాం. అయిత సౌజన్య ఇష్టమైన పండుగ మెహందీ అంటే ఇష్టపడని మహిళలు ఉండరు.పసి పిల్లలు నుంచి మొదలుకుని పండు ముసలువారు వరకు ప్రతి ఒక్కరూ మైధాకును ఇష్టపడుతారు.ప్రస్తుత కాలంలో కోన్లు వచ్చిన ఆశాడ మాసంలో మాత్రం గోరింటాకును నూరీ చేతులకు పెట్టుకుంటాం.బొమ్మ విజయ ఆనాదిగా వస్తున్న ఆచారం గొరంటాకులో మంచి ఔషధ గుణాలు ఉంటాయి.ఇది పూర్వం నుండి వస్తున్న సంప్రదాయం మాత్రమే కాకుండా వాతావరణంలో జరుగుతున్న మార్పుల వల్ల సంభవించే శరీర రుగ్మతలను తొలగించే చక్కటి ఔషదం.అందుకే ఆషాఢ మాసంలో గోరింటాకును తప్పకుండా పెట్టుకుంటా..గద్దె భాగ్య సాంప్రదాయ... ఔషదం మైదాకు ను చేతులకు పెట్టు కోవడం అనేది సంప్రదాయంతో పాటు మంచి ఔషధం కూడా,ఇది పూర్వం నుండి వస్తున్న ఆచారం.నేడు కొన్లు వచ్చాయి



యువతలు కొన్ని సందర్భాల్లో కొన్లను వాడాల్సి వస్తుంది.మంచి కంపెనీలకు చెందిన గోరింటాకు కొన్లలో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. శుభకార్యాలకు మహిళలు తప్పక మైధాకునే పెట్టు కుంటున్నారు.చినాల పుప్పలత బట్టర్ ఫ్లై కిట్టీ పార్టీ ఆద్వర్యంలో మా కిట్టీ పార్టీ ఆద్వర్యంలో ప్రతీ సంవత్సరం ఒక పెద్ద పండుగ లాగా ఈ ఆషాఢ మాసంలో గోరింటాకు సంబరాలు నిర్వహించుకొంటాం. అందరం ఒక చోట కలుసుకుని పూజలు నిర్వహించి అనంతరం మెహందీ ని చేతుల నిండా పెట్టుకుంటాం.ఆ రోజంతా నృత్యాలతో సంబరాలు జరుపుకుంటాం.అయిత సౌజన్య మైధాకుతో ఆరోగ్యం పొలాల్లో పనిచేసే మహిళలకు గొరంటాకు మంచి ఆరోగ్యాన్ని ఇస్తుంది.ఇప్పుడు రీడిమేడ్ రావడం వలన రసాయనిక పేస్టులు వాడడంతో చర్మ వ్యాధులు వస్తున్నాయి.కొత్తగా పెళ్ళైన యువతులు ఆషాఢంలో తల్లి గారింటికి వచ్చి గోరింటాకు పెట్టుకుని మురిసి పోవడం అనేది ఆనవాయితీగా వస్తుంది.పట్టణాల్లో అయితే చాలా మంది కోన్లను మాత్రమే ఉపయోగిస్తారు.రత్న శ్రీలత తయారు చేసే విధానం మైధాకులో చింతపండు వేసి మధ్యలో నాలుగు బొట్లు మజ్జిగ వేస్తూ రోట్లో రుబ్బాలి.నాణ్యమైన గోరింటాకు ఎంచుకుని ఆకులు లేదా పొడిని వేడి నీళ్లలో కలిపి రాత్రంతా నానబెడితే మంచి రంగులో పండుతుంది.మెహందీ,హెన్నాకు కాఫీ పొడిని కలిపి రాత్రంతా నానబెట్టాలి తర్వాత రోజు పెట్టుకోవాలి.దీంతో కాఫీ బ్రౌన్ కలర్ లో పండుతుంది.నిమ్మరసంలో పంచదార వేసి చిక్కటి సిరప్ తయారుచేసుకోవాలి.మెహందీ చేతులకు పెట్టుకున్నాక తడి ఆరే సమయంలో లెమన్ షుగర్ సిరప్ ను చేతులకు పెట్టుకోవాలి.బండం సుమలత చర్మవ్యాధులు రాకుండా...వర్షాకాలంలో గోరింటాకు పెట్టుకుంటే చర్మ వ్యాధుల భారీ నుండి రక్షించు కోవచ్చునేది ఆరోగ్య రహస్యం.ఆషాఢంలో వర్షాలు ఎక్కువగా కురవడంతో పంట పొలాలు బురద మయమై క్రిమి కీటకాలు పెరుగుతాయి.మహిళలు పొలాల్లో వరినాట్లు వేయడం వలన చేతులు,కాళ్ళకు బురద అంటుకుంటుంది.ఈ ఆషాఢమాసంలో మైదాకు పెట్టుకుంటే చర్మ వ్యాధులు రాకుండా కాపాడుతుందని వైద్యులు చెబుతున్నారు.రత్న సౌజన్య

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల అప్పగింత



**కాటారం,జూలై 7 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీసు స్టేషన్ పరిధి లో గల కాటారం గ్రామానికి చెందిన పుడిమి ఆనంద్,రుద్రారం గ్రామానికి చెందిన జాడి రాజబాబు ల మొబైల్ ఫోన్లు గత కొద్ది రోజుల క్రితం పోవడంతో వీరంతా కాటారం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.పిర్యాదు దారులు ఇచ్చిన మొబైల్ వివరాల ఆధారంగా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా కాటారం పోలీస్ లు అనధి కాలంలోనే వెతికి పట్టుకొని ఆదివారం రోజున పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ఆకుల శ్రీనివాస్ ఆద్వర్యంలో బాధితుల కు మొబైల్ ఫోన్లు అప్పగించారు.త్వరితగతిన మొబైల్ లు పట్టుకుని బాధితులకు సేవలు అందించడంలో కాటారం పోలీస్ లు చురుకైన పాత్ర పోషించడం తో మండల ప్రజలు, వ్యాపారస్తులు,బాధితులు పోలీసులకు అభినందనలు తెలియజేశారు.

# అక్రమంగా నిల్వ ఉన్న మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్న రూరల్ పోలీసులు



**మిర్యాలగూడ నవభూమి జూలై 7:-** మిర్యాలగూడ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోనీ రవీందర్ నగర్ లోని రైల్వే స్టేషన్ రోడ్డు పక్కన గల శబరీష హోటల్ టిఫిన్ సెంటర్ వద్ద హోటల్ యజమాని అక్రమంగా బీర్లు, విస్కీ కలిగి ఉండి హోటల్ లో అమ్ముచున్నారనే సమాచారం పై హోటల్కు వెళ్లి తనిఖీ రూరల్ పోలీసులు సోమవారం తనిఖీ చేసి స్వాధీనం చేసుకున్నారు. హోటల్ యజమాని బాణాల శ్రీనివాస్ రెడ్డి తన హోటల్లో సుమారు 31 లీటర్ల వివిధ రకాల పేర్లు, 28 లీటర్ల వివిధ రకాల విస్కీ బాటిల్లను అక్రమంగా కలిగి ఉండగా పంచనామ నిర్వహించి స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ట్రాలీ స్వాధీనం చేసుకున్న పోలీసులు



**మిర్యాలగూడ నవభూమి జూలై 7:** మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామ శివారులో సోమవారం అక్రమముగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఆలగడప గ్రామ శివారులో పెట్రోలింగ్ సిబ్బంది వెళ్లగా ఒక ట్రాక్టర్ లో ఇసుక నింపుకొని వస్తూ పోలీస్ వారిని చూసి ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ ట్రాలీ ని అక్కడే వదిలి ఇంజన్ తో పాటు పారిపోయినాడు, ట్రాక్టర్ ట్రాలీ కి ఎటువంటి నెంబర్ లేదు. అట్టి ట్రాక్టర్ డ్రైవరు యాజమాని వివరాలు తెలుసుకోనగా ఆలగడప గ్రామానికి చెందిన డ్రైవరు కత్తుల జగన్ యాజమాని ట్రాక్టర్ ట్రాలీని పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్, యాజమానిపై కేసు నమోదు చేసినట్టు రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ

# తహసీల్దార్ కార్యాలయం ముందు ఎఐకెఎఫ్ ధర్నా

**మిర్యాలగూడ నవభూమి, జూలై 7:-** రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత రైతు సమాఖ్య (ఎఐకెఎఫ్)తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మిర్యాలగూడ తహసిల్దార్ కార్యాలయం ముందు ఎఐకెఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేసి డిప్యూటీ తహశీల్దార్ రజినీకాంత్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ మన రాష్ట్రంలో వర్షాకాల వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతులు విత్తనాలు నాటుతున్న విషయము మీకు తెలిసింది అన్నారు అందుకు అనుగుణంగా రైతులకు కావాల్సిన ఎరువులు విత్తనాలు పరికరాలు రుణాలు సరైన రీతిలో అందుబాటులో లేవన్నారు ఈ కారణంగా రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిపై ఆధారపడిన రైతులను కొంతమంది మధ్య దళారీలు వ్యాపారులు రైతుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు ప్రభుత్వం గత ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు అన్నారు రైతుకు ప్రకటించిన సమగ్ర వ్యవసాయ రుణ ప్రణాళిక పూర్తిస్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదు అన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా ఈ కింది సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతుల) మిర్యాలగూడ మండల కమిటీ తరఫున కోరుచున్నామని అన్నారు కౌలు రైతులను గుర్తించి వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలి. కవులు రైతులకు పంట రుణాలు మరియు రైతు భరోసా రైతు బీమా అండ నష్టం కలవడం వర్తింప చేయాలి పంట సమగ్ర వ్యవసాయ ప్రణాళిక ప్రకటించాలన్నారు. ఫైనాన్స్ ప్రకారం పంట రుణం ఇవ్వాలి మాఫీ కానీ



రైతులందరికీ పంట రుణాలు మాఫీ చేయాలి రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని రెవెన్యూ రికార్డుల వెంటనే నమోదు చేయాలన్నారు. బహుళ జాతి కంపెనీల పురుగు మందుల ధరలు తగ్గించాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి గ్రామానికి ఒక వ్యవసాయ అధికారులు నియమించాలని పోడు భూములు సాగు చేసుకుంటున్నా రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రైతు బీమా వెంటనే ఇవ్వాలని, 50 సంవత్సరాలు పైబడిన రైతులకు ప్రతినెల రూ.5,000లు పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎఐఎఫ్టిడబ్లు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, ఎఐఎఫ్డిఎస్ జిల్లా అధ్యక్షులు కాశీ, ఎఐఎఫ్టిడబ్లు జిల్లా అధ్యక్షురాలు జ్యోతి ఎఐఎఫ్డివై జిల్లా కార్యదర్శి కిరణ్, మౌనిక, గుర్వయ్య, మచ్చ సైదులు, ఇమ్మానుయేల్, శ్రీను పాల్గొన్నారు

# జీవుడే దేవుడు ఆత్మే పరబ్రహ్మాం

**భూపాలపల్లి/మహాముత్తారం జులై07 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సర్వత్మ పిరమిడ్ ధ్యాన కేంద్రంలో తొలి ఏకాదశి సందర్భంగా పిరమిడ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గడ్డం రామకృష్ణ ఆధ్వర్యంలో 100మంది పిరమిడ్ మాస్టర్ లకు హిమాలయ యోగి, ధ్యాన బుద్ధ కట్ట కళాధర్ రెడ్డి గారి చేత ఉచిత ఆత్మజ్ఞాన శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా హిమాలయ యోగి కళాధర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరంలో నెలకు రెండు ఏకాదశులు ఉంటాయని ఆషాడ మాసంలో వచ్చే మొదటి ఏకాదశిని "తొలి ఏకాదశి" అని దానినే శయన ఏకాదశని కూడా అంటారని తెలిపారు. ఈరోజు నుంచి విష్ణుమూర్తి 4 నెలలు యోగ నిద్రలో ఉంటారని ధ్యానం చేసే ప్రతి ఒక్కరికి ఆయన దర్శనం కలుగుతుందని అన్నారు. అందరూ మంచి ఆలోచనలతో భావంతో ఉండాలని తెలిపారు. భగవంతుడు సర్వాంతర్యామి అని ప్రతి ఒక్కరిలో ప్రతి జీవిలో భగవంతుడు ఉన్నాడని అన్నారు. భగవంతుడు అనగా రూపం లేనివాడని, నిరాకారుడు, నిర్గుణుడని ఆ భగవంతుడే ఆత్మ అని తెలియజేశారు. ఏ జీవిని హింసించిన మనల్ని మనం హింసించుకున్నట్లేనని అహింసయుతంగా జీవించాలని తెలిపారు. ఒకరిపై ఒకరు విమర్శలు చేయకూడదని ఎదుటి వ్యక్తిని తిట్టితే నిన్ను నువ్వు తిట్టుకున్నట్లేనని తెలియజేశారు. అందరూ మంచి భావంతో ఉండాలని చెడు కర్మలు చేస్తూ ఆగామి కర్మలు కూడబెట్టుకోవద్దన్నారు. ధ్యానమే పనిగా కాకుండా ప్రతి పనిని ఒక ధ్యానంగా చేయాలన్నారు. గంటలు గంటలు ధ్యానంలో కూర్చోవడం కన్నా ధ్యాన స్థితిలో కూర్చోవాలని హిమాలయ యోగి కళాధర్ రెడ్డి పిరమిడ్ మాస్టర్లకు జ్ఞాన సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పర్సనల్ మేనేజర్ పిడుగు మారుతి, పిరమిడ్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షురాల్లు భాగం సీతామహాలక్ష్మి, గాజుల సుజాత, పిరమిడ్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అనంతుల రమేష్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు మరియు కాటారం పిరమిడ్ సొసైటీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మహాదేవపూర్ పిరమిడ్ సొసైటీ మండల అధ్యక్షుడు బుస మురళి, భూపాలపల్లి పిరమిడ్స్ సొసైటీ మండల అధ్యక్షులు దొంగల రాజేందర్, రేగొండ, మలహర్రావు,మల్లారం, కాటారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పిరమిడ్మాస్టర్లు పాల్గొన్నారు.







# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత పాలకుర్తి ఎస్సై

### పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్



**పాలకుర్తి నవభూమి జూలై 07** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పాలకుర్తి ఎస్ఐ దూలం పవన్ కుమార్ ముఖ్య అతిథిలుగా పాల్గొని,విద్యార్థులు మహిళా సాధికారత , సఖి కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై దూలం పవన్ కుమార్ మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి,పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని,ఈ సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ గురించి ఎస్సై దూలం పవన్ కుమార్ పలు సూచనలు సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ ఓ నవీన, మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ పవిత్ర, ఫైనాన్స్ లిటరసీ ఫ్రీ షీలా రాణి, సఖి కేంద్రం కేస్ వర్కర్ జ్యోతి, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్ కేజీబీవీ స్కూల్ సిబ్బంది, ఆశా వర్కర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ గెలుపునకై సమష్టిగా పనిచెయ్యాలి

### బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి







**పాలకుర్తి నవభూమి జూలై 07** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవేండి గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి కడవెండి ఎంపీటీసీ ఇంచార్జ్ బస్వా మల్లేశం అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా సోమవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ..ఎంపీటీసీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,జీసీసీ చైర్మన్,మండల ప్రధాన కార్యదర్శిలు, మండల నాయకులు, జిల్లా నాయకులు,వివిధ గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.